
ఓం శ్రీ సాయిరాం

శ్రీ సాయి సుదర్శనగీత



స్థితి పటలం

ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

## సప్తమ అధ్యాయము — జ్ఞాన విజ్ఞాన యోగము

*(1) (04-10; ముప్పైఆరవ రోజు)*

| | |
|---|---|
| 1. | సమస్తము నేనన్న ..సర్వ భారములు మోతు.. సర్వ శరణాగతి సేయ.. నీ సర్వస్వముండనై గాతు....! |
| 2. | పదే పదే రాదు ఈ మానవ జన్మ..పరమోత్తమమైనది ఈ నరజన్మ..నూరు జన్మలకు నేడే నరుండ వైతివి<br>విదిలించు విదిలించు నీ విజ్ఞానం ..వదిలించు వదిలించు కమ్మిన అజ్ఞానం..<br>నేనుంటి నీ అండ నీ భక్తి, బంగారు కొండ....! |
| 3. | భావింతువే బతుకే బంగారు మయంగా..మూరు జన్మల నేల ఎత్తంగ వలయు ?<br>మంచి మనసున్న మనిషిగా బ్రతుకొక క్షణకాలం..కాకివై నూరేళ్ల బ్రతుకంతా కాలరాయక....! |
| 4. | నీ మంచి నీకున్న నితరులకు పంచన్న..మాయలో బడబోకు మంచిగా చెబుతున్న<br>సఖునిగా అంటున్న సఖ్యతగ చెబుతున్న..కాకిగా బతకకు కలకాల మోయి....! |
| 5. | విజ్ఞాన వీధిలో ప్రజ్ఞాన జ్యోతివై..జ్వల జ్వల జ్వల జ్వల జ్వలించ రావో<br>సాయముంటిని నేను నీ అన్న సాయిగా..మనిషి మనిషిలో మంచినే నిలుపుము<br>సర్వ జీవులందు నే సమవర్తి నైతి ..నేనుంటి నీ అండ, నా భక్త బంగారు కొండ....! |

| | |
|---|---|
| 6. | ఆత్మ జ్యోతి గను, అపై వెలుగు చీకటిలో నుంటివా..చిక్కుదువు, లే లెమ్ము నరుడా !<br>నర్తించు, నర్తించు నర్తించు ప్రళయ కాల రుద్రుండవై..మాయా బంధాలు చీల్చి చెండాడ, భద్రుండవై,<br>వీర భద్రుండవై ప్రభవించు ప్రభవించు పృథ్విలో....! |
| 7. | మంచినే చెబుతున్న..పంచ కావ్యాలు చెపుతున్న : నీ వెనుక నేనున్న నన్నందు కోవే !<br>అందుకో నా భక్త ! బంగారు కొండ....! |
| 8. | కృష్ణ పరమాత్మనే సాయి మహాత్ముడనై..చెబుతున్న గీత ఇది చెవికెక్కలేదా,<br>అజ్ఞానం, ధునిలో ఆహుతి వేయి, నీ మనసే మండే గోళమవుతుంటే..చెడు గుణాలన్ని బుగ్గిగావ....! |
| 9. | అగ్గైన, బుగ్గైన — లక్షయినా, బిక్షయినా, పక్షైన, పామైన, పరకాంత అయిన సమవర్తిగా దోచు,<br>సర్వేజన సుఖినో భవంతు ఇది సాయి చెప్పిన గీత, ఇది బ్రహ్మ గీసిన రాత....! |
| 10. | కట్టు పంచొకటి, బిక్ష చిప్ప.. ఒకటి నీడ ఇచ్చే చెట్టొకటి నీకున్న చాలు....! |
| 11. | ఏకాంత మందు ఏ కాంతను దలవక..శ్రీకాంతు పదములు చేరి తరియించు<br>చీల్చి చెండాడనా నీ పాప కర్మాలు..శ్రీ సాయినాథుండ, శాంతి కాముండ....! |
| 12. | రామన్న, కృష్ణన్న, ఈశన్న, సాయన్న, సర్వావతారాలు నేనైన, సర్వ నాముండ<br>తలచిన, పిలిచిన, అరచిన, అలసిన, నీ వెనుక నేనున్న నా భక్త బంగారు కొండ....! |
| 13. | శ్రీ సాయినాథుండ, శాంతి కాముండ..రాయింతు గీతను పలుకింతు కవితను<br>పంక్తి, పంక్తిన నేను పలుకు తున్నాను..పలుకు, పలుకున సుధలు చిలుకుతున్నాను....! |
| 14. | నీ అండ, నీ దండ, సర్వ వేళల నేను..శరణన్న గాచేటి శాంతి ధాముండ<br>బంధాలు బాపుకొని బతుకుతీపి వదిలి..సత్యలోకము వైపు సాగి రావయ్యా....! |
| 15. | ఆర్తుల పాలిటి దేవుడు గమ్ము - అన్నార్తులనింత ఆదుకొన రమ్ము<br>కన్నీరు తుడుపుము - దుఃఖాల బాపుము..స్వామి వపుదువు నీవు — సాయి వపుదువు నీవు....! |
| 16. | ఈ గీత చెబుతున్న - సాయిమాతగా చెబుతున్న..సుద్దులు బుద్దులు కావివి - సుఖము లేదీ జగతిన్<br>శ్రీ సాయి సేవలో అందు సుశ్రీ శాంతి సౌభాగ్యముల్..నీ బ్రతుకున పండగా నా భక్త, బంగారు కొండ....! |
| 17. | విష్ణుండ, కృష్ణుండ, ఈశుండ, రాముండ, విశ్వంబునకే నేను విశ్వేశ్వరుండ<br>రాముడను, సాయి దేవుడను నేనే, రహీమన్న నిరాకారుడను నేనే....! |
| 18. | మంచన్న, మమతన్న, శరణన్న, సేద తీర్చుదును నా అక్కున<br>దిక్కు, దిక్కుల దాటి నీ దిక్కు నేనున్న నీ అండగా నేనున్న బంగారు కొండ....! |
| 19. | శబరి పెట్టిన పండ్లు ఎంగిలన్నానా? భక్తితో పెట్టినదే బంగార మన్నాను<br>కొండంత దేవుడికి కొండంత పత్రా? పిడికెడు ముష్టయిన భక్తితో పెట్టు....! |
| 20. | లక్షలిచ్చినా బిక్ష, మూడు గింజల బిక్ష...సమముగానే స్వీకరించితి - సమవర్తి నైతి |

| | |
|---|---|
| | నాకేది భేదము? నీకేల భేదము! చెప్పింది విను భక్త నా బంగారు కొండ....! |
| 21. | కన, కన ఇక విను కన్న..విన, విన, విన నా వేదము చేద్దైనదా !<br>గన గన నిక ఘనుడా నీ గతి కననిక, కుక్క కుండను ముట్టు గాని...పానకము త్రాగునా....! |
| 22. | భవతారకమైన నా మాటలు వినక..తామసము నేల కూలుదువే..నీ తలరాత మార్చ లేదు ఏ భగవద్గీత....! |
| 23. | సనకు, సనకు, నను వీడి సనకు..నీవా లేగ దూడ, అడుగడుగున ఆశా వ్యామోహ వ్యాఘ్రముల్<br>నీ కుత్తుకను కొరికి ..నీ నెత్తురు ధారల గ్రోల వచ్చుచున్నవే....! |
| 24. | నీ గుణంబులు తెలిసి గూడా నీకై..దిగులందే మది యోగిని భోగిని కాదు..<br>ఏకాకిని, బంధమే మున్నది మన ఎడల..నా మది నింత నీకై బుగలు పాటు పడన్....! |
| 25. | పోబోకు క్షణమైన నను వీడి ..అనుక్షణము నీకై తపించు, నీ సఖ్యత కోరి చెప్పితి<br>వింతగ చూసెద వేల, నింతగా చెప్పితి గదా గీత, పులకింతలు లేకున్న కాని విన్న పుణ్యంగాదే....! |
| 26. | కలను నీ కనులలో, కలను నీ కలలలో, కలను నీ కవితలో, కలను నీ భవితలో,<br>కలను కడలి లోన, కలను నాకాశంబున, కలను నీలోను, నాలోను,<br>కన్పించు చుంటినే కనుల ముందు, రాయించు చుంటినే సాయిగీత....! |
| 27. | కలను అంభోనిధిని, కలను కడలి గర్భాన, కలను అణువు లోన, కలను బ్రహ్మాండాన,<br>పిండాన, అండాన, గుండాన ఉన్న గుర్తుంటే చూచుకో, బుద్ధుంటే తలచుకో....! |
| 28. | వింతలు నీతులు చెప్పితినని..విసుగు పడబోకు, వింత లేదిందులోన<br>చెప్పింది నీ గురువుగా నీతులు చెప్పుట నా ధర్మం....! |

(2) (05-10; ముప్పైఏడవ రోజు)

| | |
|---|---|
| 29. | గోంగూర నాడైనను చెప్పక బోతినే బుద్ధుల్..చెడితివి కదా !<br>ఎక్కడ ఏడుతువో అని సుద్దులు నొక్కి చెప్పితిన్....! |
| 30. | నాకేటి? నీవేపాటి? బాధను మించి మమతను పెంచి చెబుతున్న నీ ఈ గీతను....! |
| 31. | చదువుము చక్కని చదువులు....చదవాలంటే ఈ ప్రకృతి నీకు పాఠశాల గాదే....! |
| 32. | కంటే, నీవింటే, నేనంటే నదే బ్రహ్మ వాక్యము, నీ రాతను దీర్చగ లేదో ! చెట్టున, పుట్టన, గట్టున<br>మట్టిన, మదిన, మంటన, అండము, పిండము, నభోనాంతరమున నేర్పింతును రా నాతండ్రి నేర్చుము!<br>సర్వ విద్యలు ప్రకృతి ఒడిలో బడిలో....! |
| 33. | భువి నుండి నేర్చుకో భూదేవి ఓర్పు..పృథ్విపై నీవు భరియించు,<br>బాధల తరియించు..సకల పాపాల..నేర్చుకో నాతండ్రి ఇది మొదటి పాఠము....! |

| | |
|---|---|
| 34. | చెట్టైన తా హరియించు పోతూ, హర్షిస్తూ, నీడ ఇస్తూ, తన తనువంతా నీకై<br>తాంబూలముగా చేసి త్యాగియై నిలుచు...ఆ తరువు నేర్పు నీతిని కను....! |
| 35. | మరి మరీ వింటే, మరి చెప్పుకుంటే, నెవేడ బోవుదువో, నా నీడ రాలేవు<br>నొక్కి నే చెపుతున్న, ఒక్కింత వినుమన్న...సర్వ విద్యలు ప్రకృతి ఒడిలో — బడిలో....! |
| 36. | పుట్టయినా మట్టిచ్చు, మట్టైనా మణులిచ్చు, మాణిక్యములిచ్చు, తిన గింజలిచ్చు, జీవించు భాగ్యంబు నిచ్చు,<br>భాగ్యాలు నీకిచ్చు, నిది బంగారు కాదే... నేర్చుకో నాయనా... ప్రకృతి బడిలోన, ఒడిలోన....! |
| 37. | నీ కింత చెప్పంగ మతి కెక్కలేదు.. కనువిప్పి కాంతువని కాంక్షించి చెప్పితి<br>అడుగడుగు పాఠాలు అవని అంతనుండ..బడులేమినేర్పురా నీ బండ బ్రతుకుకు....! |
| 38. | చదువుకో నాయన్న, చదువుకో అన్న... విశ్వగురుండనై వినిపించు చుంటి..విశ్వేశ్వరుడనై వినుతించు చుంటి<br>నేర్చుకో నాయన్న, నేర్చుకో తండ్రీ.... ప్రకృతి బడిలోన, ఒడిలోన, నా మదిలోన....! |
| 39. | చీమలో నేర్చుకో శ్రమించు గుణము.. కూడ బెట్టుట గాదు.. శిబి నుండి, బలి నుండి గ్రహించు దాన గుణము<br>మనిషిగా జీవించు - మాధవుని అందుకో....! |
| 40. | కష్టించి మరి పుష్టిగా...బడుగు బ్రతుకులకు పెట్టు ! ఇది యొక పాఠం,<br>మది నిలువు కంటే..! నేర్చుకో నా అన్న, ప్రకృతి ఒడిలోన....! |
| 41. | ఆకాశము నుండి అందుకో మనసుంటే, అది మేఘసందేశం.. నది జలాల అది స్వీకరించినా..<br>సాగరంబు నుండి త్రాగేను కదన్న ఉప్పు నీరు..వర్షించు అమృత జలములై....! |
| 42. | పంటకు, పాడికి, జీవికి, ప్రాణములు నిల్పేటి నీరిచ్చి..ఒక్క బొట్టైనన్ అది నిలుపుకో కుండ<br>అమృత ధారలై వర్షించు కాదే....! |
| 43. | ఉప్పు నీటి బ్రతుకు నీదేమిటన్నా? దాహంబు తీర్చవు, దారి నెవరైన నడిగినా....! |
| 44. | పరికించి చూడగా ఇది నొక పాఠమై.. జలమవుదువో నీవు? పృథ్వి వవుదువో నీవు?<br>ఆకాశమవుదువో, అది నీ ఇష్టం ! కష్టము లేదన్న, కనిపెట్టి చూడు....! |
| 45. | దాన గుణమే లేదా దానవుండ వవుదువా..మంచి చూడగ లేవు మరియేటి జన్మ?<br>నువు బ్రతుకుట గొప్పా? పదిమందిని బ్రతికించుటయే గొప్ప....! |
| 46. | ఎంతని చెపుదు నీకు నీతి పాఠాలు..చిల్లికుండవు నీవు, నా నీతుల నీరేల నిలుచును<br>మట్టి కుండవు కావు ..ఒట్టి బండవు నీవు....! |
| 47. | నేర్చుకో నాయన్న ప్రకృతి బడిలోన..సంద్రాన్ని పలికించు అడుగడుగు అలలు<br>కన్నీళ్లు కష్టాలు తరలించు పొరలలో నీ మనసు పొరలలో....! |
| 48. | ఆ గుర్తు లేమి, మట్టు పెట్ట నీవు మార్తాండుడవై.. నర్తించి, నర్తించి, వర్తించు.. సమవర్తివై నీవు....! |
| 49. | అడుగడుగున నీకు అవకాశమిస్తి.. ఆపైన నేనుండ నీ సాయినాథుండ |

| | |
|---|---|
| | మరి చెప్పు వారేరి నీ నీతి పాఠాలు ! కుక్క ముట్టిన కుండ నీ బ్రతుకు కాకుండ....! |
| 50. | ఇంతగా చెప్తున్నా, చెవిపెట్టి వినకుండ..చేసేది ఏమిటో చెప్పరా కన్న !<br>పరికించి చూడంగా ఈ ప్రకృతే నొక పాఠశాల...నేర్చుకో నా కన్న..నేర్చుకో నా తండ్రి....! |
| 51. | ఆది గురువునై అడుగడుగు పలికింతు..విశ్వ సంగీతాలు వినిపింతు వినిపింతు<br>నీ కళ్ళు తెరిపింతు, నను కనాలను కాంక్ష ఉంటే .. నిన్ను కన్నానురా కన్నా నాకన్న ఎవరన్నా మిన్న....! |
| 52. | సద్గురువు చెప్పిన చదువిది..సద సద్వివేకి ధరణి వర్ధిల్లు<br>చదువుకో నా అన్న చదువుకో తండ్రీ..ప్రకృతి ఒడిలోన, బడిలోన....! |

(3) (06-10; ముప్పైఎనిమిదవ రోజు)

| | |
|---|---|
| 53. | వినుము, వినుము విన్నావా..నేను చెప్పిన వేద వేదాంగ వేదముల్..<br>విని తరించి విజ్ఞాన వీధిలో వివేకోదయమై నలరారు నవ్య జ్యోతుల నక్షత్రమై....! |
| 54. | నీ జ్యోతుల కాంతి గని తరించ భక్తులు జ్యోతులకు జ్యోతులై, సద్యో జాతులై<br>ఆ చంద్రార్కమై నవ వేదముల్ చెప్పి...వేద భక్తుల నిలిపి నలుగురికి నవ పథముల్ చూపించు....! |
| 55. | నీ మనసు పండితే, నీ పుణ్యమే నిండితే, నీ ఆత్మ రూపుడే పరమాత్మగా దోచు<br>పరమేశు ప్రతి సృష్టి పరబ్రహ్మ ప్రత్యక్ష సాక్షాత్కార వీక్షణమై.. బ్రహ్మలకు బ్రహ్మవై భాసించ గలవు....! |
| 56. | సృష్టిలో నీ చూపు, నీ దృష్టిలో సరి చూపు...మనిషి మనిషిలో బ్రహ్మ — మనసులో బ్రహ్మ<br>మమతంతా బ్రహ్మ అండము, పిండమూ....విశ్వమే నిండు బ్రహ్మ, బ్రహ్మాండమై....! |
| 57. | విశ్వమోహనా కారుండనై, ఆ మురళి లోలుండనై..విశ్వప్రేమైక నాదాలు రవళించనా నేను..ఊరంత, వాడంత, నీ నీడంత, బృందావనిగా కనిపింపజేతును కండ్ల ఎదురుగనే కమనీయదృశ్యాలు గన కాంక్షలుంటే |
| 58. | మనిషి, మనిషి మధ్య నా మురళి రవము.. మనసు, మనసు మధ్య మమతాను భవము<br>గోరంత ప్రేమున్న కొండంత దీపాలు...కోరి నే వెలిగింతు - అందుకో బ్రహ్మాండ గమ్యం....! |
| 59. | ధనాకాంక్ష విడిచిన కమలాక్షు కనిపింప జేతు..కమనీయ దృశ్యాలు నీవు కోరిన<br>గోపికలు మీరంతా, భక్తి పరాకాష్ఠత నొంద..ముక్తి మార్గ దీపికలై దీపింతురీ వేళ<br>వినాలని నీ కుంటే వినిపింతు మురళి....! |
| 60. | మనసంతా మధువని, మనిషంతా మాధవును.. బృందార్చిత వనమందుగా భువినంతా, మనమంతా<br>నందార్చిత ఆనంద రూపులై అన్న ! అన్నన్న విహరింతు గాదే....! |
| 61. | గోపికలేటి ఈ పాటి చేసెద రేటి ! నా మురళీ మోహన ముగ్ధ గానంబునన్<br>మురిపింతు, భువి నూపింతు గాదే..నాపైన భక్తి ప్రపత్తులుంటే |

| | |
|---|---|
| | వినాలని నీకుంటే - వినిపింతు విశ్వ విపంచికనై.... మాధవ మురళీ గానం....! |
| 62. | ఈ భక్తి పరాకాష్ట నందన్ — గోపింతురు గోపికలై..భక్తిన్, రక్తిన్ ఏ పాటి లేకున్న<br>కాలేరు, కాబోరు... గోపికలు, కాగలరే గొర్రె పిల్లలుగన్....! |
| 63. | మురళీ గానంబున సప్తశ్రుతు లెంచితివి..వ్యర్థ మానవ జన్మ నింకేటికి చెపుమా !<br>నేనే పాటికి చెప్పుదు, చెప్పి, చెప్పి, చెవి నొచ్చెనే గాని - నీ మనసు నచ్చని మాటలేటికిన్....! |
| 64. | భక్తిని బూటకము సేయకు, జీవన శృతి పదము జేరు..<br>శుద్ధ, భక్తి మార్గములు మూసుక పోవునేమో..అన్నన్న ! ఆ పరమేశుడైన నిను పదిలము చేయడే....! |
| 65. | పక్షైనను గూడు చేరు, పశువునైనను గూట చేరు.. మేధస్సు గల మనిషై పుడితివే పుడమిన్...<br>నీవు జేరు ఆఖరి పదమిదే నా పదముల లయించగన్, ఎందుకు బ్రతుకు హరింతువు?<br>నీ గాఢపు నిద్రలో జ్ఞానాంధకారము పోదేల..? అన్నన్న ! నా మురళి సపశృతుల్ నెంచెదవే....! |
| 66. | ఘటనా ఘటన సమర్థుడ నైన సంఘటిత సద్యోల్లత...చరిత సృష్టించ సమర్థుడ, నీకింతకు చెప్పితిన్,<br>నీ జీవిత బంధము ముక్కలు సేయగ నాకు ఒక్క క్షణము చాలు....! |
| 67. | మూర్ఖ మతివైన నీ చీకటి తెరలు తొలగింప చేయన్, అన్నన్న ! నీ వెన్నన్నా ముమ్ముందు ఎన్ని అన్న<br>ఆ క్షణమున, నీ క్షణభంగుర జీవితములకై వ్యర్థము చేయన్....! |
| 68. | చెప్పినన్ వినక చీకటి పొద్దులన్ వృధా పుచ్చుచున్..వ్యర్థపు జన్మల నేటి కెత్తెదవు, పొద్దు పోవగన్<br>గూటికి చేర తహ, తహలాడెడి ప్రాణులన్ గన, నీ జీవితపు చివరాంకము..ప్రొద్దు పోకమున్నే,<br>నా శుభ పదముల్ చేరి ప్రొద్దున్ పుచ్చన్...శుభతరుణంబయ్యె, ఒక క్షణమాగి ఆలోచింపుమా.....! |
| 69. | ఇంతలు కన్నులుండి మరి ఏటికి లాభము...నీ ఆలోచన లేటికి...? యోచన సేయుము నీ జ్ఞానపు నేత్రము<br>నేటికీ తెరవ నాశే లేదా ! నీ నోటికి వృధా మాటలేల, చేయలేవే హరినామ గానామృతంబు....! |
| 70. | మతి ఏటికి, ధృతి ఏటికి, హరి చేరని బ్రతుకే పాటికి? శృతి చేయుము, నీ జీవిత నౌకను<br>సరి జేసెడి హరి సర్వోప గతుడై ఎందెందు వెదికి చూసిన నందందే ఉండు అను క్షణమునన్....! |
| 71. | కరములు జోడించి, కనుము గిరిధరుని...మనము నేకము జేసి ధ్యానించుము విశ్వ విభుని<br>పెదవులు కదిలించుము — హరి, హరి, హరి యని.. పలికించగ.. వినిపింతును సంగీతము సరిచేసి<br>మీ మనసుల సప్త స్వరములై నను జేరెడి మీ పుట్టుకుల పుడమి సార్థక మొందన్<br>వినాలని ఉంటే వినిపింతు మీ సాయి గీతికన్....! |

(4) (07-10; ముప్పైతొమ్మిదవ రోజు)

| | |
|---|---|
| 72. | ఇచ్చుట లోపము సేయను అడిగిన అర్హత ఉన్నచో ఆనందము కుప్పలు తెప్పలుగా<br>వరముల నిత్తున్, నీ కరముల జాచుము మోహమాటంబేమి, యాచించుటకే పుట్టితివి గదా....! |
| 73. | పుట్టిన నాటి నుండి నీ పుట్టెడు బుద్ధులే మిక్కుటంబౌ పుక్కెడు పుక్కెడు బుద్ధుల ద్రాగించినన్, పురాణముల్<br>రంగరించి రయమునపోసినన్ వేసినచోటనే ఉన్న గొంగళి పగిదిన్, ఇసుమంతైన వాసిగ కదలిక లేక ఉంటివే? |
| 74. | చీకటి గమ్మెనేని, వెన్నెల వచ్చు నంచు ఓపిక నెదురు చూపులు చూచుటే, మానవ నైజం<br>రేపనునది వెల్గుల విరివెన్నెల వాకిళ్లై ఈ చీకటి నలుదిశలన్ పోగన్ చిమ్మన్....! |
| 75. | అతి ఆశల మతి మసక బారెను కాన నిరాశల జీవితం క్రుంగ దీసినన్<br>బ్రతుకు మితిగను శృతి మించి పోకు ఈ గతి దుర్గతి గాదెప్పుడున్....! |
| 76. | వెన్నెల విరిసెనేని చీకటికై చుడంబోవు చీకటి వెల్గులు<br>చీటికి, మాటికి వచ్చున్ చీదర పడనేల మర్మ మెరిగిన చిక్కుల్ తీరున్....! |
| 77. | సుఖాలలో నెన్నడు కానవు ఆ సుదర్శనున్ బాధలు కల్గెనేని భగవంతు డొచ్చునే? నీదగు బ్రతుకుల బాగున్<br>సేయ గుర్తుగన్, బాధల గని రోదించకు భగవంతుని దరి జేర్చు దగ్గర దారే సుమా....! |
| 78. | బాధల కోర్తు వేని భగవంతుడు మెచ్చున్, ఇచ్చున్ ఓర్పు వచ్చున్ ముందు ముందు సుఖములని ఎంచి<br>బాధల దూరకు భగవంతుడుని జేర్చు దగ్గరదారంటు ధైర్యము కనుమా....! |
| 79. | సుఖముల గని, అదొక అగాధముల ఖని, మునిగినన్ ముంచుచు, అడుగుకు అట్టడుగు చేర్చున్<br>ఇసుమంతైనను సంతృప్తులు నందించగ లేని అవొక సౌఖ్యములా....! |
| 80. | బాధలు ఓరిమిన భరింతు వేని నీ పూర్వపు పాప కర్మ పంచితముల్ కరిగి సానం పట్టిన వజ్రమై నీక్కం<br>కడిగిన ముత్యమై భగవంతుని తలపులలోని నాదగు పాద పద్మము చింతలు చేయుదురు గదా....! |
| 81. | భవ తారకమై — భవాబ్ధిన్ దాటించు నావికలై భగవద్భక్తుండు — జేరు భక్త వత్సలున్<br>జీవిత మంతన్ గడపంబోరు చీకటి లోనన్ అజ్ఞాన అంధకారము చీల్చ నొకపరి<br>భగవత్ సంకీర్తన సేయుము విరియు వెన్నెలల్ వేయి వేల శరచ్చంద్ర కాంతులై<br>ఈ పదము దివ్య పదమున్ జేర్చున్....! |
| 82. | పుణ్య చింతనల్ చేయగ లేవే సుఖ సౌఖ్యములు వున్న ఇలన్ ..శ్రీపద చింతనములు నీ మనమందున<br>చేయలేక, ఔరా ! ఇది నా పరాక్రమ మంచు మీసాల నిమ్మకాయలు నిల్పు పగిదిన్ పొగరంబోతు పోట్ల<br>గిత్తవై, మిడి మిడి సిరుల మించు మదంబున చిర చిర లాడెదవు స్పష్టంతన్ చిన్నజీవు లటంచున్....! |
| 83. | కాదే నే కాంచ నీవొక అల్ప ప్రాణివే ! అన్యుడవో ఈ హీన గుణముల అన్యాయము నవుదువే?<br>అన్నన్న ! కాంచగలేవే పాటికిన్ అది దేవున్  నీ జీవితం అసాంత మడుగంటగన్....! |

| | |
|---|---|
| 84. | కను, కను, విను, విను, అడుగున, అట్టడుగున నీ పాప చింతనల్, కరుగగ నీ ఆక్రందనల్<br>"భగవంతా ! శ్రీ కాంతా ! ముంచుము, నీ పద సౌభాగ్యముల్ చేర్చను చేయూత నిమ్ము<br>నే నాటికైనన్" పిలు అంచున్ అవకాశమున్నది గాన, ముక్తిన్ నివ్వ ముముక్షున్నై ఆవిర్భవింతు నీకీ<br>అవకాశం, ఆకాశమంటు సౌఖ్యంబిలన్ కానవు సుమ్మీ....! |
| 85. | లేదనన్, పాప పుణ్యముల్ నొకటిగన్ తలచుచు స్థిత ప్రజ్ఞుడవై,<br>సుఖమున పొంగక, కష్టమున కృంగక, ఖర్మముల్, ధర్మముల్ నొక పగిది జూచు స్థితి నందినన్<br>భగవదాశ్రిత పదమంద గలవు నీవు ఆశ్రిత మందారున్....! |
| 86. | స్థితమతివై ఏ స్థితుల నీ మతి చలించ నీకు — నీ కర్తవ్య పాలన ధర్మము<br>జేసితి వేని, కామివి గాక నవుదువు మోక్ష గామివే....! |
| 87. | క్రీగంటన్ జూచు చుంటి నీకంట పడకుండగన్, గంటన్ గంటన్ అరగంట ఏ ఐదు ఘడియలైనన్<br>కనులు అర మూతలు పడనీక, నీవే పగిది ధర్మముల్ సేతువో అని, నా కంట కప్పగ లేవు అడుగడుగు<br>నీ అంతరాత్మ సాక్షియై నిలుచు చేసిన పాపముల్ చెప్పినన్ చాలు పరితప్తుండవై పరిపాలించు....! |
| 88. | మునిగిన దేది లేదు, ముందుకు వచ్చు చున్నది ముప్పున్ ! నీ కనువిప్పున్ కల్గించు శ్రీ కాంతున్<br>నీ అంతరాత్మన నిలచి నీ అడుగడున తట్టి జెప్పుదు నేను కర్మల నంటక సేయుము కర్తవ్య పాలన<br>నిను పాలింతు, మాటన్ దప్పక నా ధర్మ పాలనన్....! |
| 89. | చీకటి వెలుగుల ఒక్క రీతిగను కష్ట సుఖ సౌఖ్యంబున పొంగకు, క్రుంగకు<br>ధర్మముల్ తప్పక కర్మముల్ కలిగింప జేతు నిశ్చింతుడవై నుండుము, నే ఆశ్రిత పక్షపాతినే....! |
| 90. | కష్టము కలిగెనంచు కలత పడి "రాడే నా దేముడో రాముడో" అని కేకలిడన్ పరుగిడి వచ్చి నిన్ పాలింపన్<br>పని లేదను కొంటివా !కలిగిన నందు కన్ను గానక "ఎక్కడ ఆ దేముడు<br>నే కాదే భగవంతుడంచు" బీరము పలకగన్....! |
| 91. | ఈ పగిది బేరము సేతువవురా ! నాతో పశ్చాత్తాప్తుండవై, పరితప్త హృదయమునన్<br>చేసిన తప్పున్ మరి సేయక బోను తప్పలంచు నా మది తట్టి పిలిచిన, నీ మది తలుపుల తెరచి<br>తటాలున కాచెద, పాలించెద, ఆలించెద నీ మూర్ప నిలకడయై నిలిచి నంతనే, నిజమిది నమ్ము....! |
| 92. | తడి గుడ్డన గొంతులు కోయ నేర్చిన శిష్యా ! నీ కొత్త దారుల, మోసపు క్రొంగొత్త నవకళ మోసపు నాట్య<br>కళానిష్ఠల్ నన్నే మార్చగ లేవు, ఆది నుండి ప్రళయాంతక నాట్య కోవిదుడన్, నీ పీకలు<br>పట్టు కొందు, పాతాళమున్ తొక్కుదు, నటరాజ మూర్తినై....! |
| 93. | కల్మష మొదిలి ఆ కలతన్ బాప ముక్తి కాంతన్ జేరగ పిలుతువేని<br>ఆ క్షణము నీ ఆర్తారవముల ఆలించి, పాలించి ఇచ్చెద కైలాసమున్ పద కైవల్యమున్....! |

(5) (08-10; నలభైవ రోజు)

| | |
|---|---|
| 94. | అనన్య ప్రేమన ఈ ఆది పురుషుని కోరెదవేని పూర్ణ యోగమున నిమగ్నుడ జేసి,<br>సంపూర్ణ విభూతి బలాది గుణంబుల, సంపూర్ణత గల్గెనేని ఆత్మ రూపుడ వైనన్ కాంచ గలవే....! |
| 95. | సదా సద్గతుల్ గనగ సదమల మతి వైతివేని సంపూర్ణ తత్వ జ్ఞానము తెల్పెద<br>సద్యో జ్యోతుండవై వెలగంగ విశ్వ సంపూర్ణతన్....! |
| 96. | కోటికి నూటి మంది, ఆ నూటికి ఒక్కడే ఒక్కండుగా నను కోరి జేరుటకు<br>శరణాగతి నందిన చెప్పెద నా యదార్థ రూపమున్....! |
| 97. | విజ్ఞానపు వెల్గుల కాగడాలు నీ కన్నుల వెల్గించగ కాంతువు రమాకాంతుని తత్వ దృష్టినన్....! |
| 98. | పరమాత్మ తత్త్వం బెరుగవు పరమంతను ఆ పరమేశ్వరుడే ! పరుడవు గాకు, ఆ పరమాత్మ<br>పాదార విందముల చెంతకు పరమాత్మీయుడవై జేరంగ పిలిచె, పరతత్వం గనుమా....! |
| 99. | భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశంబు, బుద్దిన్, మానసమున్,<br>అహంకారమున్, అష్ట భాగంబులుగ విభజించన్ అపర జడ ప్రకృతి....! |
| 100. | కాంచుము, జ్ఞాన నేత్రుండవై మిన్నంగన్ భిన్నంగన్ ఉన్న ప్రకృతి పర అన పేరున<br>సంపూర్ణ జగతిన నా జీవన రూపంబు, చేతనా ప్రకృతి గనుమా ! నీ కన్నుల చేతన్....! |
| 101. | సకల భూతముల్ పర, నపర ప్రకృతుల నుండే ప్రభవించు జగతి సంపూర్ణంబుగన్<br>ప్రభవము, ప్రళయము జగతికే మూల కారణమై, పరము నేనై యుంటిన్....! |
| 102. | సకల చరాచర జగత్తంతయు దారమున గుచ్చబడిన దండై నాయందే నిలిచి ఉండనే....! |
| 103. | సూర్యచంద్రులన్ వెల్గించు వెల్గులన్, సకల వేదముల నినదించు ఓంకారముల్<br>ఆకాశమున్, శబ్దమున్, పురుషులున్, పురుష తత్వమున్ వెల్గునది, వెల్గించు చున్నది నేనే....! |
| 104. | అగ్నిన్, తేజస్సున్, పృథ్విన్, పవిత్ర గంధంబున్, సకల భూత చరా చర చరముల జీవమున్,<br>తపోధనుల తపస్సున్, నేనే.. నేనే... నేనై నిండి యుంటిన్ నేనే నేనైన, నేనే నిన్ జేరిన<br>సకలము విష్ణు స్వరూపము నందున్....! |
| 105. | సకల భూత జాలంబులకు, సనాతన మైన బీజంబు నేనే, సకల బుద్దుల సుబుద్ధి నేనే,<br>తేజో విధుల తేజము నేనే, తేజ స్వరూపమున్ నేనే, మకరందమున్ గ్రోలు త్రేటివై<br>తేట తెలుగున్ తెలియంగ చెప్పితి గీతార్థ సారముల్....! |
| 106. | మాటికి, మాటికిన్ నీ నోటికిం అందించ గీతామృత రస పానముల్, పది జన్మల నొక్క పగిదిన్<br>సంపూర్ణత నిచ్చు పూర్ణ అమృత కుంభమై ఆస్వాదించు గీతామృత మిది....! |
| 107. | గుణములకు గుణము నైతి మరి నిర్గుణుండ నైతి, సత్వ రజ స్తమో గుణంబుల భావంబులు |

| | |
|---|---|
| | కల్గె నావలననే వాస్తవంబునన్ నేనున్ వానియందు లేను నాయందున్ ఏ గుణముల్ లేనే లేవు....! |
| 108. | గుణమతి వైతి వేని, నిర్గుణ తత్వమున్, భగవద్గుణమున్, జ్ఞానమున్ గ్రహించి తరించుమా....! |
| 109. | త్రిగుణంబులు భావంబుల జగతి మోహిత మవుచు నుండన్, ఈ త్రిగుణంబులకు అతీతుడేనని<br>ఏనాటికి నరుడా తెలియం గలవు....! |
| 110. | త్రిగుణాత్మక మవును అలౌకిక మయిన నా మాయ అతి దుస్తరమా ! దాటంగ నేర నెవ్వరు,<br>నిరంతరమున్ నిర్వి మగ్నులై ఈ నిరంజునిన్ భజింప<br>మాయన్ చీల్చి, దాటింతు సంసార సాగర భవ బంధముల్....! |
| 111. | మాయన జ్ఞానమున్ కోల్పోవుదురు రాక్షస స్వభావులగు, భువి నీచ మానవుల్,<br>కర్మల్, పాపపు కర్మల్ వల్ల కర్ములౌ మానవుల్ నను కడదాక కాంచగ లేరులే....! |
| 112. | ఉత్తమ కర్మలున్ ఒనరించు మానవుల్ కొలికి పూసగ నొక్కడు, నొక్కండైన నుండగ వచ్చు<br>అట్టి మానవుడు అర్థార్థుల్, ఆర్తుల్ !<br>జ్ఞాన జిజ్ఞాసుల్, చతుర్విధ భక్తులు నన్ను జేరి తరించగ వత్తురు....! |
| 113. | నరుల్ నాలుగు విధ భక్త వరుల్ ఐక్యత అనన్య భావంబుల చరించుచున్..ప్రేమల, భక్తుల జ్ఞానుల<br>అత్యుత్తముడౌ తత్త్వం దృష్టితో కాంచునేని నేనే ఆ జ్ఞానికి అత్యంత ప్రీతి పాత్రుండగుదు....! |
| 114. | నా యందు అనురక్తుడయిన భక్తుడు జ్ఞానియౌ భవమంతన్ భగవంతుని రూపమై నొప్పారు<br>సుస్థిరతన్ తనమతి శ్రీ పతిన్ నిల్పి స్థిరమతి యగున్ నాలుగు విధ భక్తుల్ నాకు ప్రీతి పాత్రులే....! |
| 115. | నన్నున్ నరయంగ గలడు నల్గురిలో నొక్క జ్ఞానియే నాదగు సమదృష్టిన్ నల్గురిన్ జూచిన<br>ఆ నల్గురి దృష్టి నా సృష్టిని గాంచగ అదృష్టవంతుడొకడే సుమీ....! |
| 116. | జన్మసుకృత ముండెనేని సర్వము సర్వేశుడటంచు నరగున<br>సరసిజముల చేరి తరించు వాడే సద్గతి నొందున్....! |
| 117. | భోగియై, భోగలాలసతల్ సంసార మాయలన్ బడి కామితములకే<br>క్షుద్ర దేవతల కొలిచి ఆయువుల్ క్షీణింప జేసుకుందురు గాదే....! |
| 118. | పదుగురి భక్తులన్ పరిపాలింపన్ ముక్తులన్ చేయంగ పరి, పరి రూపంబుల<br>పరిణామంబుల బహు, బహు క్షేత్రంబుల ముక్కోటి దేవతలనై మీ ముంగిట నిలచితి ముక్తి నివ్వ....! |
| 119. | జగమంతన్ నిండినన్, నీ క్షీణపు దశ వచ్చెనేమో ? దశ దిశలన్, దిక్కులన్, దిక్కైన నా దిక్కున్ జూడక<br>మంత్ర తంత్రముల మరిడమ్మల మాంత్రికుల జేరి నీ ఆయువు క్షీణంబు చేసుకొంటివే....! |
| 120. | నిన్ పూర్ణ జీవిగ సేయ, పరిపూర్ణ కుంభమున్ నీ ముంగిటికి అరగింపుల నివ్వన్<br>నానా ఎంగిలి బ్రతుకులకు నాల్కల్ దాల్చెటి మీ జిహ్వల కొరకంచులు పెట్టినన్<br>పునీతులై, ఈ పూర్ణ పురుషుని పాదములు పట్టంగ నేర్తువే....! |

| | |
|---|---|
| 121. | అజ్ఞుల్ మానవులు విజ్ఞత కోల్పోయి నా పరతత్వమున్, పరమోత్తమమై ఉన్నన్<br>అవినాశనముల్ నంద పరభావమున్ తెల్వగ లేక ఇంద్రియా తీతుడనౌ నన్ను తమ బుద్ధుల<br>తమ రూపుల నంట గట్టి ఆనందించుదురు....! |
| 122. | సచ్చిదానంద రూపుండ సాయి పరమాత్మను ఏ నాటికి నాదౌ భావమున్ అంద గలరో....! |
| 123. | మీకున్ ఆకలి ఉన్నదంచు నాకున్ మెతుకులు జూపెడి వారు<br>నా ఆకలి తీర్ప నిజముగ మీ చేతన్ జూచి నవ్వుల నవ్వక కోపగింతునా....! |
| 124. | మీ కిచ్చిన సిరి కాంచి — సంతృప్తి నుండగ లేక, సదా అన్యపు సంపాదనల వక్రపు గతుల<br>మీ గతులున్ మరచి గంటలు గట్ట — నీ పొట్టకు బెట్ట నలుగురికి పెట్టు నొప్పక, ఆ అర్థపు గంటులన్....! |
| 125. | మూటల్ గట్ట — అర్ధమున కొచ్చునా ఆ అర్థము — బ్రతుకున వ్యర్థపు ప్రొద్దుల వుచ్చుట గాదే....! |
| 126. | ఆ కాలుడు వచ్చిన నీ తలకింద దిండు గున్న గంటిన్<br>నీ వెంట రానిచ్చునే ! ఆ రాపిడికి మెడకింద రాచపుండు వచ్చు గాని....! |
| 127. | మింటిన కమ్మిన మబ్బుల వలె ఆ మాయపు తెరలు నరుల క్రమ్ముచు నుండు<br>అజ్ఞానమున్ అహంకారమున్ మరచి తొలగించగ ఆ మబ్బున్ వెలుగు ప్రభాకర దివ్య ప్రభలన్ గాంచి<br>నీ మాయపు తెర చించుము, మాధవు నీ డెందము నందే అందగలవు....! |
| 128. | అందందు వెదికి చూచిన అందగ లేవు నీ అజ్ఞానమునన్<br>ఎందెందు జూచి వెదికిన కాంచగ లేవు నీ ఎదురుగ ఉన్న గోవిందుని పొందున్.... ! |
| 129. | నీ అహంకార అజ్ఞానపు గంటుల్, అంటుల్, సొంటుల్ కట్టలు కట్టి ఆవలికి నెట్టు.. సర్వస్య శరణాగతి అన<br>ఆత్మ నందే సాక్షాత్కార మిత్తు — సదానంద మూర్తవుచు నీ సాయి పరమేశుండే....! |
| 130. | నేనింత తత్వము చెప్పునన్ వింత కాదే ! నీవీ పగికిది చచ్చెదనుచు ఏడ్చెదవు.. చచ్చిన చావు గాదే....! |
| 131. | చచ్చెద ననుచు ప్రతి క్షణము చచ్చు చుందువు చింతలు మాని తత్త్వం అర్థం గాదని<br>నీ ఏడుపు అవల గట్టున పెట్టి నా పాదములు పట్టు — చెప్పెద తేట తెనుగునన్....! |
| 132. | దేహము విడిచి చచ్చెదవేని ఆత్మవై భాసిల్ల గలవు ఆత్మయై అలమటించకున్ దేవుడై భాసిల్ల గలవు....! |
| 133. | ఆత్మకు చావున్నదే ! అది అంతం యున్నదే ! అంతరార్థము చెప్పితి — నీ వీనుల విందుగ<br>తేటల తెలుగు గీతికలై — గీతా రసామృత పానముల్....! |

(6) (09-10; నలభై ఒకటవ రోజు)

| | |
|---|---|
| 134. | శ్రీ మదనంత కోటి బ్రహ్మాండ నాయకుడ రాజాధి రాజ యోగి రాజుండనైనను<br>భక్తులకు బానిసనై వినమ్రుడనై మీ రాక కాంక్షించుచు కావలి కాయుచున్న — మీ సాయి మూర్తినే....! |
| 135. | సద్బుద్ధి సదాచారములు సమత మమత సద్బోధ సేయగ సద్గురుండనై ఆ శిరిడీ నిలయంబున<br>ఆశ్రిత మందారుడనై, ఆశ్రితుల అనుక్షణమున్.. రక్షింప సమకట్టిన సర్వ రక్షకుడనై నిల్చితిన్....! |
| 136. | నాకున్న ఏకైక వ్యసనం భక్తులన్ ముక్తులం జేయ సమకట్టుటే !<br>అనాది నుండిన్ నేటికీ నేనెన్ని రూపంబు లెత్తినన్ నా సారూప్య మిచ్చుటే నాదగు లక్ష్యం....! |
| 137. | లక్ష భక్ష్యంబులు తిను భక్తుండ నీవైనన్ భక్తి నను చేరు లక్షణమే నీ కొక లక్ష్యం !<br>భవ బంధముల్ బాపెద నన్న నీ భారముల్ నే మోసెదనన్న ఆ నిర్లక్ష్య వైఖరేలకో?<br>లక్ష్యం మార్చు — లక్ష్మీపతినే నీ సద్గురు రూప మెత్తితిన్....! |
| 138. | భగవంతుడు అలిగిన గురు అనుగ్రహ ముండెనేని చేర్చున్ భగవంతు చెంత<br>సద్గురువు అలిగెనేని భగవంతున్ పొందు దారుల్ బంద్ అగున్....! |
| 139. | గురు అనుగ్రహ ముండెనేని సర్వం సానుకూల మగున్<br>ఈ గురు పీఠమున్.... ఆది, అనాది నుండి ఆది గురువు శంకరుడయ్యె....! |
| 140. | ఆ శంకరుని సశిష్యుడు శ్రీ మహావిష్ణువే కాదా...? ఆ విష్ణువు శిష్యుండ పరబ్రహ్మను బ్రహ్మ<br>బ్రహ్మకు వసిష్ఠుడున్, ఆ నాటి నుండి ఆ పరిభ్రమణ ఈ నాటి సాయినాథుడున్....! |
| 141. | దయగల దేముడై అత్రి అనసూయ పుత్రుండు, ఆ దత్తుండు ఎవరను కొంటివి<br>నేనే, నేనే అన నీదగు చిన్న బుర్రకు ఏ నాడెక్కున్....! |
| 142. | నేనెవరో నీకు తెల్పునా? అపై కదా ఆ పైవాడిని తెలిసుకొనుట<br>ఇది తెల్పుటకే ఆ సద్గురువు దత్త రూపుండై అవతరించె....! |
| 143. | నరులలో అధికుండై, గురువులకు గురువై, అష్టాంగ సిద్ధుల్, అణిమాది విద్యల్<br>యోగముల్, యాగముల్, జ్ఞానముల్ ఏనాడున్ ఎంతమంది గ్రహించి తరించిరే...? |
| 144. | కోటికి, నూటికి తేలక ఆ నూటికి ఒక్కడే కలడే సద్గురువు<br>సదోప దేశముల్ అంది ఆ సారసాక్షుని చరణముల్ చేరి తరించగన్....! |
| 145. | తరగక శిష్యులా, అనవరతంబుగ తరంగంబులై, తరిమి, తరిమి<br>తరచి తరచి అడిగిరే అర్హత లేకన్, సంపూర్ణ విశ్వాసము ఉన్న శిష్యుడొక్కండైనన్ చాలునే....! |
| 146. | లెక్కకు మిగిలె ముప్పదిలో మెప్పున్ పొందు శిష్యులు ముగ్గురై<br>అలర్కు, డాదిగ మరి నొకరో ఇద్దరో చెప్పన్ నాకే సిగ్గాయే....! |

| | |
|---|---|
| 147. | మీ నరుల గుణములు అనాది నుండి అనుమానపు రోగులు కాదే !<br>శ్రద్ధన్, సబూరిన్ మించిన సౌభాగ్యం ఉన్నదే, సద్గురువున్ సేవింప....! |
| 148. | పొట్ట బొడిచిన — కట్టెతో కొట్టినన్ కానరు విశ్వాస మొకింతన్<br>కనపడునే మిము మెచ్చి ఆ కమలా కాంతుడు....! |
| 149. | దయా రసమును శిష్యులకు పంచి సద్గురు ఉపదేశములు సేయ నెంచిన<br>ఆ దత్తుండనే — సంపూర్ణ విశ్వాసము నుంచక అపూర్ణులైతిరి — పూర్ణులు గాక....! |
| 150. | అసంపూర్ణ మూర్తి సదుద్దేశమును సక్రమపు రీతుల్ చెప్పిన సద్గురుడంచు<br>నమ్మని మీ అహంకారమూర్తుల గాంచి అదృశ్యమయ్యె నరుల కంట బడక....! |
| 151. | పూర్ణులయిన గద ఆ పూజ్యుని దర్శన మొందుట సర్వస్వ శరణాగతి<br>ఆ నాడున్, ఈ నాడున్, ఏ నాడున్ చేసిన సంపూర్ణ మతియై సద్గతి నిత్తున్....! |
| 152. | పాసిన కూడున్ చాలు ఆ కుక్కకు పెట్టన్, నీ కేటికి సద్గురు ఉపదేశ<br>అమృత పూర్ణ కుంభముల్, కనకపు సింహాసనము శునకము మెచ్చునా....! |
| 153. | ముక్తి మార్గ మిత్తు నంచు ముముక్షుడు ఆ దత్తుడు రాగ<br>యోగ మాయ క్రమ్మిన మీరు కుక్కలన్ గని నే తక్కువ వాడంటిరే....! |
| 154. | తర్కం చేసి — తన్నుక చస్తిరి కాని, పరతత్త్వము నందించ వచ్చిన పరమాత్మనంచు, ఎందరు గుర్తించిరి<br>పో, ఆ విజ్ఞాన జ్ఞాన యోగముల్ గుర్తించిన, గురి ఉంచిన వారలే, త్రాగ గలరు పరామన్న మంచున్....! |
| 155. | నేడు పరితపించినన్ పరమ దయామూర్తి దత్తుండున్ మీ కందగ ఏ నాడైనన్<br>అర్హత నెందరు అందెదరో, చెపుడీ ! వ్రేళ్ళ పైన లెక్కించైనన్....! |
| 156. | అడుగడుగున గురువును విసిగించి అడిగడిగి జవాబులు రాసెడి ఈ నాటి శిష్యులకున్న<br>అనర్హత, అవగుణంబులే అడిగిన చెప్పలేదంచున్ కత్తుల కర్రల మొత్తెడి నీవేటి ఉత్తమ శిష్యుడవు....! |
| 157. | లంచం పెట్టినన్ తరగతుల తరలించెడి సుద్ద ముదుపుల్ కాన్కల నివ్వ కాదన గల ఓ గురువు,<br>నూటికి నొక్కండైనన్ చిక్కిన మీ చేతన్ చంపక చావక యుండెనా....! |
| 158. | మీ అనర్హత అజ్ఞానమున్ చంపిననాడే వత్తురు పైకొత్తురు, అప్పటి దనుకన్<br>ఈ అద్దపుదారులు దొక్కెడి అజ్ఞానపు అంధ విద్యార్థి పైకొచ్చెద నంచు పాపపు పాకుడు బండన<br>పాకుతు అధమ పాతాళమంటన్ అడుగుకు అట్టడుగుకు అడుగున్ పడి చత్తురు....! |
| 159. | నీకు సద్గురువు గురించి చెప్పుట నాకున్ నోరు నొచ్చుటకే !<br>సత్ శిష్యుల్ కోటికి నూటికి తేలినన్ సద్గురువుల్ నేటికీ ఈ నాటికి నూటికి నొక్కండు లేడు పో....! |
| 160. | ఈ గంతకు, ఆ బొంతకు గురుశిష్యుల్ సమానమౌదురు<br>గాడిదల చెంతకు గాడిదల్ పోక పంచకళ్యాణి పరిగెత్తునే....! |

| | |
|---|---|
| 161. | అప్పటినుండి నిప్పటి వరకు ఇప్పట్టు పట్టు పట్టి కంటికి రెప్పల్ నడుమ లేవు<br>నే కాంచుచునే నుంటిన్ మీ సరికొత్త గురుశిష్య సంబంధ బాంధవ్యముల్....! |
| 162. | ఓరిమి లేదు కూరిమి ఏమి నేర్తురు ! అన్నన్నా ! కూరుకు పోతిరే కుత్తుక బంటి వరకున్....! |
| 163. | చుట్టలు త్రాగ నేర్పినవాడు గురువంచున్ గుర్తించి మ్రొక్కిన నీ విజ్ఞతకు వెర్రినై జూచితిన్<br>విజ్ఞాన వెలుగుల నింపక, ఆ వెన్నెలదొంగ నీ వెన్నంటి వచ్చినన్ వెర్రియై నను గుర్తించక<br>ఈ గొర్రెలమందల గలసితిరే....! |
| 164. | మిము తీర్చి దిద్ద ధాతకు ధాతయో, విధాతకున్ విధి విధానము మార్చ<br>మరెన్ని అవతారముల్ రచించవలయునో....! |
| 165. | ఏడేడి ఏకలవ్య శిష్యుడు ? గురువుకై తన వ్రేలు ఖండించి నిచ్చిన త్యాగ ధనుడు.. కడిగిన ముత్యంబౌ<br>కీర్తిన్ మిగిల్చి, కదిలిపోయె ఆ కమలాకాంతుని దివ్య పాదారవిందములంటన్....! |
| 166. | ఏడేడి, భక్తిన నను పిల్చి ప్రియబాంధవుడటంచు — భగవంతుడటంచు సర్వంనమ్మినందుకే — అతని<br>రథసారధినైతి భువనభవనాంతరములకున్ — ఏక ఛత్రంబుగా ఏలిన జగన్నాయకుండనే....! |
| 167. | ఏడి ! ఏడేడి ! ఈ నాడేడి అర్జునుని లాంటి శిష్యులు లేకున్నన్<br>అతని కాలిగోటికి బోలు అదృష్టమున్నదా ఈనాటి విద్యార్థులకున్....! |
| 168. | భక్తిని పిల్చిన బంటునై మీ వాకిట ముందర పడిగాపులు గాయనా !<br>మీ పాపపు బ్రతుకులనైన పరిహరింప వచ్చిన సాయి పరమాత్ముడనే....! |
| 169. | నువు కొట్టెడి కొబ్బరిచిప్పలకున్ నీ విచ్చెడి రెండు రూకలకున్ అడిగితినని ముడుపులు కోరెడి స్వామి<br>ఆ సాయంబుచు, వాపోయెడి నీవేడనను సద్గురువని నమ్మితివే....! |
| 170. | గురువన అర్థం తెలియని ఈ నాటి శిష్యులకు గురు సద్బోధల్ గూర్చి చెప్పుట హాస్యాస్పదమే !<br>రోగికి పథ్యపు మెతుకుల్ పెట్టంగ అరుగునే<br>పంచ భక్ష్య పరామన్న సమేత సద్గురు బోధల్ వంట బట్టునా....! |
| 171. | ఎంతటి సద్గుణ ఖని యైనన్ శోభించెనా, గురు శుశ్రూషణల్ చేయనిదే మాణిక్యమైన మట్టిం ఉన్న వెలకట్ట<br>వచ్చునే ! మకిలిం దులిపి బంగారం తీసిన నాడే వెదజల్లు జిల్గుల వెల్గులన్....! |
| 172. | కనుకన్ పట్టుము గురుపదముల్ ఆ పరమ పద సోపానముల్ చేర్చ<br>ఎంతటి విజ్ఞానినైనన్ మార్గ దర్శకుడు ఎన్నన్ చేరునే, పరంధాముని చెంతకున్ ....! |
| 173. | పద పదమున విషయ వాసనల్ విషగంధుల పడవేయ,<br>గోతుల్ నాతుల్ ఎదురైన పడక నిల్చుటే వింతే సుమా....! |
| 174. | శ్రద్ధ, సబూరిన్ నీ మనమున నిలిపి సద్గురున్ నమ్మిన నిను జేర్చ సులభతర మార్గములన్<br>తనకు తానై ఏ ఒక్కడు పెట్టంగ నేర్చునే ! ఇది స్వగృహ పరిశ్రమ అటంచు....! |

| | |
|---|---|
| 175. | విజ్ఞాన రీతుల్, గణితముల్, గణించుట కాదిది సంపూర్ణుడవై సద్గురువు నమ్మిన సంపూర్ణాంకమై<br>సదా సదమలమూర్తి చేరుదువు, మరు నేటికిన్..? శేషములేని జన్మలై గురు శుశ్రూషణల్ కల్గునే ! |
| 176. | నాడు జగద్గురువైన ఆ శ్రీకృష్ణ పరమాత్మ ఈ నిజమున్ లోకమునకు చెప్పుటకే<br>సాందీపని శిష్యుడై శుశ్రూషల్ చేసితి ! అహురా, నాకున్ విజ్ఞానమున్ లేకనా....! |
| 177. | విద్యార్థి అనగన్ అర్థంబు తెలియునే ! విద్యన్  అర్థించు సవినయతన్<br>ఈ ఘోర కలిన్ అర్థమే మారి అనర్థమున్ దెచ్చె...! |
| 178. | గురువుపై గురి ఉంచక గూఢపు రీతుల బెదిరించగ వచ్చునే విద్యల్<br>నిగూఢ రీతులన్ ఈ గాఢపు విద్య అర్థించకన్....! |
| 179. | సువినయ సంపన్నతల్ కల్గగ సద్గురు సుశ్రూషల్ చేయక.. శ్రద్ధ, సబూరి చూపక రాణించునే ధరణి... ?<br>ఔరా! ప్రియశిష్యులకు నేడు గురువే అన్వేషింప వచ్చె....! |

ॐ ॐ ॐ